క్లుప్తంగా

బందరులో 96.55 శాతం పింఛన్ల పంపిణీ



మచిలీపట్నంటౌన్: మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో వైఎస్సార్ సామాజిక పింఛన్ల పంపిణీ ఆదివారం నాటికి 96.55 శాతం పూర్తయింది. నగరంలో మొత్తం 19,194 పింఛన్లు ఉండగా 18,532 పింఛన్లను వలంటీర్లు పంపిణీ చేశారు. ఇంకా 662 మందికి పింఛన్లు అందజేస్తే నూరుశాతం లక్ష్యాన్ని సాధించనున్నారు. పింఛన్ల పంపిణీలో జిల్లాలో మచిలీపట్నం నగరపాలక సంస్థ నాల్గో స్థానంలో నిలిచింది.

16న బహిరంగ వేలం

పెడన: పెడన పురపాలక సంఘ పరిధిలో పూలు, పండ్లు, కూరగాయాల మార్కెట్, మత్స్యమాంసాదుల మార్కెట్, వారపు సంతలో ఆశీలు వసూళ్ల హక్కునకు ఈ నెల 16న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి. వెంకటరామయ్య ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లీజు దరావత్తు రూ.2లక్షలు, సాల్వెన్సీ విలువ రూ.10లక్షలు అని తెలిపారు. 2024 ఏప్రిల్ ఒకటి నుంచి మార్చి 31, 2025 వరకు ఆశీలు వసూళ్లు చేసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ఆ రోజు ఉదయం మున్సిపల్ కార్యాలయంలో 11 గంటలకు జరిగే ఈ వేలం పాటలకు ఆసక్తి ఉన్న వారు మున్సిపల్ కార్యాలయంలోని సంబంధిత అధికారులను సంప్రదించాల్సిందిగా సూచించారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం



మచిలీపట్నంటౌన్: ఇమ్మనేని లక్ష్మీనారాయణ రావు, సావిత్రమ్మ ఆదివెలమ సంఘం విద్యానిధి నుంచి పలు కోర్సుల్లో చదువుతున్న విద్యార్థులకు ఆదివారం రూ. 60 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. స్థానిక బలరాముని పేటలోని ఆదివెలమ సంఘం కార్యాలయంలో ఆ సంఘ అధ్యక్షుడు పిల్లారిశెట్టి శ్రీనివాసరావు ఆరుగురు విద్యార్థులకు రూ. 10 వేలు చొప్పున రూ. 60 వేలు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీనారాయణరావు కుమారుడు డాక్టర్ వెంకటచంద్రశేఖర్ ఆదివెలమ విద్యార్థులను చదువులో ప్రోత్సహించేందుకు ఈ సాయాన్ని ప్రకటించి సంఘం ద్వారా అందించేందుకు కృషి చేయటం అభినందనీయమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, సంఘ నాయకులు పిల్లారిశెట్టి సత్యనారాయణ, మాదిరెడ్డి సతీష్, కుసుమ హరినాథ్, వద్దంశెట్టి ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

వృద్ధురాలి నేత్రాలు దానం



సరోజిని(ఫైల్)

నాగాయలంక: గ్రామంలోని 2వవార్డులో ఆదివారం అనారోగ్యంతో మృతి చెందిన వృద్ధురాలు కొడాలి సరోజిని(75) నేత్రాలను విజయవాడ (తాడిగడప) ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి దానం చేశారు. మృతురాలి భర్త సుబ్బారావు, కుమారుడు సత్యనారాయణ, కుమార్తె తలశిల ఉషారాణి స్వచ్ఛందంగా నేత్రదానానికి ముందుకొచ్చారు. స్థానిక సుదర్శి మానవతా సేవా సంస్థ నిర్వాహకులు తలశిల రఘుశేఖర్, కె. వెంకట నారాయణలకు సమాచారం అందించగా వారి సహకారంతో ఆస్పత్రి వైద్య నిపుణుడు డాక్టర్ సాయి బృందం ఆమె నేత్రాల నుంచి కార్నియాలను సేకరించారు. తమ సంస్థ ద్వారా ఇప్పటికీ సేకరించిన నేత్రాలు 200జతల నేత్రాలు కాగా తద్వార అంధులైన 400మందికి చూపును కలిగించే అవకాశం దక్కడం ఎంతో సంతృప్తి ఇస్తుందని రఘుశేఖర్ వెల్లడించారు.

భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ట



పెడన: మండల పరిధిలోని పుల్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానంలో శివాలయం, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఆదివారం నిర్వహించారు. గత రెండు రోజులుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు పూర్తి చేసిన పిమ్మట ఆదివారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ భక్తుల కోలాహలం నడుమ వైభవంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కృష్ణాజిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రమేష్(రాము) హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీరితో పాటు పెడన ఎంపీపీ రాజులపాటి వాణి, మాజీ ఎంపీపీ అచ్చుతరావు ఉన్నారు. టీడీపీ నాయకులు కాగిత కృష్ణప్రసాద్, బూరగడ్డ వేదవ్యాస్‌లను సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పుల్లపాడు గ్రామానికి చెందిన జోగి సుబ్రహ్మణ్యం తదితరులు ప్రముఖులకు స్వాగతం పలికి స్వామి వారి దర్శనం చేయించారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం

వాడవాడలా చుక్కల మందు వేసే కార్యక్రమం

మచిలీపట్నంటౌన్: పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ అన్నారు. నగరంలోని 43, 50 డివిజన్లలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ చిన్నారులు పోలియో బారిన పడకుండా ఉండేందుకు అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు వారి తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలన్నారు. దీని వల్ల పోలియో రహిత సమాజం సాధించటం సాధ్యమవుతుందన్నారు. నగరంలోని 50 డివిజన్లతో పాటు రైల్వేస్టేషన్, బస్టాండ్, కోనేరుసెంటర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 103 పల్స్‌పోలియో కేంద్రాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. నగరంలోని 3వ డివిజన్‌లో డెప్యూటీ మేయర్ శీలం భారతి ఆయా డివిజన్లలో కార్పొరేటర్లు చిన్నారులకు పోలియోచుక్కలు వేశారు. 43, 50 డివిజన్లలో జరిగిన కార్యక్రమంలో మేయర్‌తో పాటు కమిషనర్ బాపిరాజు, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోనేరుసెంటర్‌లో..

నగరంలోని కోనేరుసెంటర్‌లో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు లింగం మోజెస్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలియో రీజనల్ చైర్ సీహెచ్ సాయి ప్రసాద్, రోటరీక్లబ్ కార్యదర్శి అనుపమ ముఖర్జీ, సభ్యుడు డి. చినవెంకయ్య పాల్గొన్నారు.

చిన్నారులకు చుక్కల మందు..

కోనేరుసెంటర్: బందరు మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం విజయవంతం అయింది. చిన్నాపురం, తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. చిన్నాపురం పీహెచ్‌సీ పరిధిలో 2002 మంది చిన్నారులకు గాను 1931 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి 97.45 శాతం కార్యక్రమాన్ని పూర్తి చేశారు. తాళ్లపాలెం పీహెచ్‌సీ పరిధిలో 1656 మంది పిల్లలకు గాను 1316 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, 97% పూర్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కానూరు సొసైటీ అధ్యక్షుడు శ్రీకాకుళం నాగేశ్వరరావు, వైద్యులు టి. పావని, లాస్ హరిత, జి. సాయి సుస్వర తదితరులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

గూడూరు: రెండు పోలియో చుక్కలు నిండు జీవితాలను కాపాడుతాయని గూడూరు జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు పేర్కొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం పటాన్ పేటలోని ఆరోగ్య కేంద్రంలో జెడ్పీటీసీ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో గూడూరు సీహెచ్‌సీ డైరెక్టర్ అబ్దుల్ సలీం, వైస్ సర్పంచ్ ఉసా దివ్యభారతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మేయర్ వెంకటేశ్వరమ్మ

పోలియో నిర్మూలనే లక్ష్యంగా..

పెడన: పోలియో రహిత సమాజ స్థాపన కోసమే పోలియో చుక్కల మందు పంపిణీ అని పెడన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ గరికపాటి చారుమతి అన్నారు. జాతీయ పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల పరిధిలోని పెనుమల్లి గ్రామంలో ఏఎంసీ ఛైర్‌పర్సన్ చారుమతి, ఎంపీపీ రాజులపాటి వాణి గురువిందగుంట గ్రామంలోను చిన్నారులకు చుక్కల మందు వేశారు. పెడన పట్టణంలోని 23వ వార్డులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం నాగకుమారి, కౌన్సిలర్లు కటకం ప్రసాద్, పిచ్చిక సతీష్‌బాబు, ఉమ్మిటి తనూజ పాల్గొన్నారు. పెడన అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో 2,289 మందికి గాను 2,214 మందికి వేసినట్లు యూపీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ సాయిప్రీతి తెలిపారు. పెడన పీహెచ్‌సీ పరిధిలో 2,873 మందికిగాను 2,745 మంది చిన్నారులకు చుక్కల మందు వేసినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పర్వేజ్‌హైదర్ తెలిపారు. చేవేంద్ర పీహెచ్‌సీ పరిధిలో 1,801 మంది చిన్నారులకు గాను 1,747 మందికి వేశామని పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రదీప్‌కుమార్ తెలిపారు.

97 శాతం పూర్తి..

బంటుమిల్లి: బంటుమిల్లి, పెదతుమ్మిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరిధిలో ఆదివారం ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాల్లో 97 శాతం పూర్తి చేసినట్లు వైద్యాధికారి పీవీ పవన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా చినతుమ్మిడి గ్రామంలో కేంద్రంలో ఎంపీపీ వి. చినబాబు పోలియో చుక్కలు వేశారు. అలాగే ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆయా కేంద్రాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వైద్యాధికారి పవన్‌కుమార్ పర్యవేక్షణలో 3,008 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

నాగాయలంకలో 97శాతం..

నాగాయలంక: మండల పరిధిలోని నాగాయలంక, ఎదురుమొండి, సొర్లగొంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో నిర్దేశిత లక్ష్యంలో వైద్య సిబ్బంది 97శాతం పూర్తి చేశారు. మండల హెడ్‌క్వార్టర్‌లోని పలు పోలియో కేంద్రాల్లో సర్పంచ్ కైతేపల్లి అంకాలు, పంచాయతీ సభ్యుడు, ఆర్యవైశ్య ప్రముఖుడు చిట్టా వీర అన్నపూర్ణయ్య, వైద్యాధికారులు డాక్టర్ వి.శివరామకృష్ణ, డాక్టర్ ఎం.ఇంద్రకుమార్ రెడ్డి బాలలకు పోలియో చుక్కలు వేసారు. అనంతరం నాగాయలంక ప్రధానవీధుల్లో పల్స్ పోలియో ర్యాలీ జరిపారు. సొర్లగొందిలో డాక్టర్ కె.శ్యామ్‌ప్రసాద్, ఎదురుమొండిలో డాక్టర్ ఫాతీమున్నీసా, స్థానిక ప్రజాప్రతినిధులు పోలియో చుక్కలు వేశారు.



మునిపెడలో పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీ ఛైర్‌పర్సన్ హారిక, ఉప్పాల రాము

విజయవంతంగా పల్స్‌పోలియో

కృత్తివెన్ను: కృత్తివెన్ను మండలం మునిపెడ గ్రామంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, పెడన వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ ఉప్పాల రాము చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కృత్తివెన్ను ఎంపీపీ గరుడప్రసాద్, జెడ్పీటీసీ రత్నకుమారి పోలియో కేంద్రంలో పోలియో చుక్కలు వేశారు. కృత్తివెన్ను పీహెచ్‌సీలో 1620, చినపాండ్రాక 1745, లక్ష్మీపురం 1580 కృత్తివెన్ను మండలంలో మొత్తం 5100 మంది చిన్నారులు లక్ష్యం కాగా 4945 మందికి పోలియో చుక్కలు వేసి 97% సాధించారు

98 శాతం మందికి చుక్కల మందు..

కోడూరు: కోడూరు, మందపాకల పీహెచ్‌సీలో వైద్యాధికారులు ప్రతిమ, నౌషిన్ పర్యవేక్షణలో చిన్నారులకు పోలియో చుక్కల వేశారు. కోడూరు పీహెచ్‌సీ వద్ద జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, విశ్వనాథపల్లి ఎంపీపీ పాఠశాల వద్ద ఎంపీపీ కొండవీటి వెంకటకుమారిలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోడూరు పీహెచ్‌సీ పరిధిలో 2,830మంది చిన్నారులకు గాను 2,776మంది చిన్నారులకు చుక్కల మందు వేసి 98శాతం పూర్తి చేసినట్లు వైద్యాధికారి ప్రతిమ తెలిపారు. మందపాకల పీహెచ్‌సీ పరిధిలో 1462మంది చిన్నారులకు గాను 1414మంది చిన్నారులకు చుక్కల మందు వేసి 96.5శాతం పూర్తి చేసినట్లు వైద్యాధికారి నౌషిన్ చెప్పారు.

చిన్నారులకు పోలియో చుక్కలు..

పెదకళ్లేపల్లి(మోపిదేవి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 984 మంది చిన్నారులకు గాను 949 మందికి పోలియో చుక్కలు వేసి 96 శాతం సాధించినట్లు పెదకళ్లేపల్లి పీహెచ్‌సీ డాక్టర్ కె. హారిక తెలిపారు. డాక్టర్ ఎ. శ్రీరామ్‌సాయి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



గూడూరులో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న వేముల సురేష్



పెదకళ్లేపల్లి పీహెచ్‌సీలో పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ హారిక



ఘంటసాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ రజనీ కుమారి

జీవితాల్లో వెలుగులు..

ఘంటసాల: రెండు చుక్కల మందు చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఎంపీపీ వేమూరి రజనీ కుమారి అన్నారు. ఘంటసాల పీహెచ్‌సీ పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రంలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎంపీపీ వేమూరి రజనీ కుమారి, ఘంటసాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ వేమూరి వెంకట్రావులు ఆదివారం ప్రారంభించగా, పెద్దగూడెంలో గ్రంథాలయంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎంపీటీసీ దిరిశం వెంకటలక్ష్మి ప్రారంభించారు. అలాగే ఘంటసాల, ఘంటసాలపాలెం, శ్రీకాకుళం పీహెచ్‌సీ పరిధిలోని ఘంటసాలపాలెం సచివాలయంలో సర్పంచ్ దొనె రజని, గోగినేనిపాలెంలో సర్పంచ్ కుంపటి సుశీల, పాపవినాశనంలో సర్పంచ్ కుంపటి అనిత పోలియో చుక్కల మందు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పోలియో నిర్మూలన ధ్యేయం

మంగళాపురం(చల్లపల్లి): పోలియో నిర్మూలన ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం గ్రామంలోని వైద్య ఆరోగ్య శాఖ ఉప కేంద్రంలో సర్పంచ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.



మంగళాపురంలో పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ నాగేశ్వరరావు



బంటుమిల్లి మండలం, చినతుమ్మిడి కేంద్రంలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ చినబాబు



తాళ్లపాలెంలో చిన్నారులకు పోలియో చుక్కలు కానూరు పీఏసీఎస్ అధ్యక్షుడునాగేశ్వరరావు



పెనుమల్లిలో చిన్నారికి చుక్కల మందు వేస్తున్న పెడన ఏఎంసీ ఛైర్‌పర్సన్ చారుమతి



కోడూరు చిన్నారికి చుక్కల మందు వేస్తున్న జెడ్పీటీసీ సత్యనారాయణ



నాగాయలంక సబ్ సెంటర్‌లో చుక్కలు వేస్తున్న పంచాయతీ సభ్యుడు అన్నపూర్ణయ్య

7న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పెడన: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల ఏడో తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపీపీ రాజులపాటి వాణి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో వి. రెడ్డయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా ఎంపీడీవో కోరారు.

రోడ్డు ప్రమాదంలో హెడ్‌కానిస్టేబుల్‌కు గాయాలు

పెడన: రోడ్డు ప్రమాదంలో హెడ్‌కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలైన సంఘటన పెడన పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బంటుమిల్లి మండలం ఆర్తమూరు గ్రామానికి చెందిన ఎం. నాగేంద్రప్రసాద్(45) వీరవల్లి పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. శనివారం సాయంత్రం విధులకు హాజరయ్యేందుకు ఆర్తమూరు నుంచి ద్విచక్రవాహనంపై వీరవల్లికి బయల్దేరాడు. పెడన తోటమూల సమీపంలోకి రాగానే ప్రసాద్ వాహనాన్ని లారీ బలంగా ఢీ కొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన ప్రసాద్‌ను మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు పెడన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమపాళ్లలో అభివృద్ధి, సంక్షేమం

కోనేరుసెంటర్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. బందరు మండలం తాళ్లపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ. 20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కిట్టు మాట్లాడుతూ గ్రామంలో రూ. 20 లక్షలు నిధులతో సుమారు 323 మీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి చెందని రహదారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో అభివృద్ధి చేసేందుకు అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వాలిశెట్టి రవిశంకర్, గ్రామ సర్పంచ్ మదిరి అశ్విని, కానూరు సొసైటీ అధ్యక్షుడు శ్రీకాకుళపు నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహ రథసారథులు పాల్గొన్నారు.



సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న పేర్ని కిట్టు

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి



కృత్తివెన్ను: రాష్ట్రాభివృద్ధితో పాటు పేద ప్రజల అభ్యున్నతి మరింత సాధించాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకోవాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉప్పాల రాము అన్నారు. ఆదివారం వారు కృత్తివెన్ను మండలంలోని మునిపెడ, యండపల్లి, చెరుకుమిల్లి పంచాయతీలలో ప్రజాదీవెన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రతి పేద కుటుంబానికి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమం ఏ రాష్ట్రంలోనూ అందలేదని అందుకు మనమంతా జగనన్నకు రుణపడి ఉంటామన్నారు. ఇంతకు మించిన అభివృద్ధి మరింత జరగాలంటే మరోమారు ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలన్నారు. యండపల్లి పంచాయతీ గాంధీనగరం గ్రామానికి త్వరలో వంతెనకు శంకుస్థాపన జరుగుతుందని, అదే విధంగా గాంధీనగరం గ్రామంలో రూ. 10 లక్షలతో రహదారి నిర్మాణం చేయనున్నట్లు రాము వివరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ కృష్ణా జోనల్ ఛైర్మన్ పి. మహేష్, ఎంపీపీ గరుడప్రసాద్, జెడ్పీటీసీ రత్నకుమారి, ఏఎంసీ ఛైర్మన్ గంగాధర్, పార్టీ మండల కన్వీనర్ వెంకట్రాజు, స్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ భూపతిరాజు, సర్పంచ్‌లు పి. శ్రీదేవి, ప్రభుప్రసాద్, కృపావేణి, దేవస్థాన ఛైర్మన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

హామీల అమలులోనూ రికార్డు

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన బందరు మేయర్ వెంకటేశ్వరమ్మ

మచిలీపట్నంటౌన్: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ అన్నారు. నగరంలోని 9వ డివిజన్‌లో రూ. 10 లక్షల వ్యయంతో 140 మీటర్ల మేర పొడవు, మూడు మీటర్ల వెడల్పుతో, 45వ డివిజన్ బస్టాండ్ పక్కనున్న ప్రధాన రహదారిని రూ. 27 లక్షలతో 228 మీటర్ల మేర అభివృద్ధి చేసేందుకు ఆదివారం ఆమె టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రజల అవసరాలను తీర్చేందుకు సీఎం ప్రతి క్షణం ఆలోచిస్తూనే ఉంటారన్నారు. దీనిలో భాగంగానే చెప్పినదీ, చెప్పని పనులను చేసి ప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డెప్యూటీ మేయర్లు శీలం భారతి, కమిషనర్ బాపిరాజు, మాజీ డెప్యూటీ మేయర్ తంటిపూడి కవిత, మునిసిపల్ మాజీ ఛైర్మన్ షేక్ సలార్ దాదా, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ ఛైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు, 9, 45 డివిజన్ల కార్పొరేటర్లు రాసంశెట్టి వాణిశ్రీ, ఆకుల వరలక్ష్మి, ఆయా డివిజన్ల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్‌లు రాసంశెట్టి చంటి, ఆకుల శ్రీనివాస్, అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వరరావు, డైరెక్టర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి(కిట్టు) పుట్టినరోజు సందర్భంగా మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ కేక్ కట్ చేశారు.



9వ డివిజన్‌లో పనులను ప్రారంభిస్తున్న మేయర్ వెంకటేశ్వరమ్మ తదితరులు

ఉత్సాహంగా ఫేర్‌వెల్

బంటుమిల్లి: స్థానిక కొమ్మారెడ్డి ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల 2023-24 పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో ఆటలు, పాటలతో కార్యక్రమాన్ని అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె. కిశోర్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలు ఆందోళన లేకుండా రాయాలన్నారు. విద్యార్థులు సంవత్సర కాలంగా చదివిన విద్య పరీక్ష ఫలితాల తర్వాత భవిష్యత్తును నిర్దేశిస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ కె. శోభ, డైరెక్టర్ కిషోర్, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

శరవేగంగా మహాశివరాత్రి పనులు

పెదకళ్లేపల్లి(మోపిదేవి): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాటు పనులు శరవేగంగా సాగుతున్నాయి. మండలంలో దక్షిణకాశీగా పేరుగాంచిన పెదకళ్లేపల్లిలో వేంచేసియున్న దుర్గా, పార్వతీ సమేత నాగేశ్వరస్వారస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 5 నుంచి 13వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. కృష్ణానదిలో పిండప్రదానానికి తరలి వచ్చే భక్తుల సౌకర్యార్థం పంచాయతీ అధికారులు నదిలో చెత్త, కుళ్లిన పదార్థాలు, గుళ్ల నత్త పెంకులు ఏరివేయించారు. స్నానఘాట్స్ వద్ద ట్రాక్టర్‌తో దున్ని చదును చేయించారు. కరకట్టకు ఇరువైపులా ఉన్న ముళ్లకంపను తొలగించారు. రథం బజారులో చెట్లు కొమ్మలు తొలగించినట్లు సర్పంచ్ అరజా సంధ్యారాణి, గ్రామ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ తెలిపారు.